సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం । 14 । మే । 2024



సోమశిలలో 7.85 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో సోమవారం సాయంత్రానికి 7.85 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వివిధ కాలువలకు 210 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.74,500
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.6,672
మూడు శాతం జీఎస్టీతో	రూ.6,872
సవర (8 గ్రాములు)	రూ.54,976



అనుక్షణం.. సమన్వయం

పోలింగ్‌ను పురస్కరించుకొని భారీ బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేశారు. ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ అనుక్షణం పరిశీలిస్తూ సిబ్బందికి సూచనలు చేశారు. 8లో



ఓటేసేందుకు వీల్‌చైర్‌లో వస్తూ..



ఏ సమయానికి ఎంత పోలింగ్ శాతం అంటే..





ఓటు వేసిన ఆనందంతో యువతులు

ఓటేసిన ప్రముఖులు



విజయసాయిరెడ్డి



ఖలీల్ అహ్మద్




ఆదాల ప్రభాకర్‌రెడ్డి



కుటుంబసభ్యులతో కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మేకపాటి విక్రమ్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి



ప్రతాప్‌కుమార్‌రెడ్డి దంపతులు



అనిల్‌కుమార్‌యాదవ్

ఓటెత్తిన సింహపురి



నెల్లూరులోని సెయింట్ జోసెఫ్స్ స్కూల్లో..



కదల్లేని స్థితిలోనూ ఓటేసేందుకు..

75 శాతానికి పైగా పోలింగ్ నమోదు

- ఉదయం ఆరు నుంచే క్యూలలో బారులుదీరిన ఓటర్లు
- ఎండ తీవ్రతను సైతం లెక్కచేయని వైనం
- పోలింగ్ సరళి బట్టి వైఎస్సార్‌సీపీకే మరోసారి అవకాశం
- చెదురుమదురు ఘటనల మినహా ఎన్నికలు ప్రశాంతం
- రెచ్చిపోయిన టీడీపీ మూకలు
- విజయసాయిరెడ్డిపై దాడికి యత్నం



సాక్షి ప్రతినిధి నెల్లూరు: సార్వత్రిక సమరంలో సింహపురి ఓటెత్తింది. జిల్లాలో 75 శాతానికిపైగా పోలింగ్ నమోదైంది. సోమవారం సాయంత్రం ఆరు గంటల్లోపు క్యూల్లో ఉన్న ఓటర్లకు ఓటేసే అవకాశాన్ని కల్పించారు. కావలి, ఉదయగిరి, కోవూరు నియోజకవర్గాల్లో అక్కడక్కడా స్వల్ప చెదురు మదురు ఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ దఫా ఉదయం ఆరు గంటలకే క్యూల్లో ఓటర్లు బారులుదీరారు. మహిళలు, వృద్ధులు, యువత ఉత్సాహంగా తరలివచ్చారు. ఏ క్యూలో చూసినా మహిళలే అధికంగా కనిపించడం విశేషం. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా ఓటేసేందుకు కదిలారు.

మరోసారి ఫ్యాన్ జోరే..

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సరళిని పరిశీలిస్తే మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల అంతర్గత సర్వేల్లోనూ ఇదే అంశం స్పష్టమైందనే విషయం తెలుస్తోంది. ప్రధానంగా పల్లెల్లో పోలింగ్ శాతం పెరగడంతో పాటు మహిళలు, వృద్ధులు బారులుదీరి ఓటేయడం వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా మారింది. మరోసారి సంక్షేమానికే మహిళామణులు జై కొట్టారని ఎగ్జిట్ పోల్స్ చెప్తుండటంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఖుషీఖుషీగా ఉన్నారు.

దాడులకు తెగబడిన పచ్చ పార్టీ

- కోవూరు నియోజకవర్గంలో టీడీపీ మూకలు రెచ్చిపోయాయి. పోలింగ్ సరళి వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉండటంతో జీర్ణించుకోలేక అల్లర్లు సృష్టించేందుకు యత్నించారు. పోలింగ్ ప్రక్రియ పరిశీలన నిమిత్తం బుచ్చిరెడ్డిపాళెంలోని అమ్మవారితోపు పోలింగ్ బూత్ వద్దకు వైఎస్సార్‌సీపీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి వెళ్లారు. ఆ సమయంలో పోలింగ్ బూత్ వద్ద ఉన్న ఓటర్ల దాహార్తిని తీర్చేందుకు గానూ తన వాహనంలో ఉన్న వాటర్ బాటిళ్లను ఇవ్వడాన్ని నేరంగా భావించిన టీడీపీ మూకలు రెచ్చిపోయి ఆయనపై దాడికి యత్నించాయి. పోలీసులు సకాలంలో చేరుకొని వీరిని చెదరగొట్టారు.
- ఉదయగిరి నియోజకవర్గంలోని సీతారామపురంలో టీడీపీ నేత మెట్టుకూరు చిరంజీవిరెడ్డి తన అనుచరులను వెంటేసుకొని పోలింగ్ బూత్‌లోకి వెళ్లడాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు తప్పుబట్టారు. దీంతో ఆయన అనుచరులు వాగ్వాదానికి దిగి దాడికి యత్నించారు.
- అల్లూరులో పచ్చ పార్టీ శ్రేణులు రెచ్చిపోయి వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై దాడికి తెగబడ్డారు. ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. వైఎస్సార్‌సీపీ నేతకు చెందిన వాహనాన్ని ధ్వంసం చేసి నిప్పుబెట్టేందుకు యత్నించగా స్థానికులు అడ్డుకున్నారు.
- కావలి నియోజకవర్గంలోని ముసునూరులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై టీడీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి.



దర్గామిట్టలోని బాలికోన్నత పాఠశాలలో..



మేకపాటి రాజమోహన్‌రెడ్డి



కలెక్టర్ హరినారాయణన్ దంపతులు



బీద మస్తాన్‌రావు



ఆనం అరుణమ్మ



పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మనుక్రాంత్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ ఖాయం

- పార్టీపై జిల్లా ప్రజల ఆదరణ మరువలేనిది
- జిల్లాలో రౌడీయిజాన్ని అణగదొక్కుతాం
- పార్టీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): నెల్లూరు లోక్‌సభ, దాని పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని పార్టీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రామ్మూర్తినగర్‌లోని తన కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ సిటీ అభ్యర్థి ఖలీల్ అహ్మద్, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు తదితరులతో కలిసి విలేకరులతో సోమవారం ఆయన మాట్లాడారు. అధిక పోలింగ్ శాతం నమోదవ్వడం ప్రభుత్వానికి వ్యతిరేకమంటూ కొందరు మాట్లాడుతున్నారని, అయితే ఇందులో ఎలాంటి నిజం లేదని చెప్పారు. రాష్ట్రంలోని 87 శాతానికిపైగా కుటుంబాలు సంక్షేమ పథకాలను అందుకున్నాయని, వీరందరూ తమ పార్టీకే ఓటేశారని తెలిపారు. డబ్బుతోనే రాజకీయాలు చేసేందుకు టీడీపీ నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి యత్నించారని ఆరోపించారు. లోక్‌సభ పరిధిలోని నియోజకవర్గాల్లో డబ్బులను ఆయన భారీగా పంచారని విమర్శించారు. జిల్లాలోని అన్ని సీట్లను తామే గెలవబోతున్నామని.. జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరు సిటీలో టీడీపీ అభ్యర్థి నారాయణపై ఖలీల్ అహ్మద్ గెలవబోతున్నారని చెప్పారు. కోవూరు, నెల్లూరు సిటీ నియోజకవర్గాల్లో ఓటర్లకు టీడీపీ భారీగా డబ్బులను పంచిందని, అయితే తమ పార్టీకే ప్రజలు పట్టం కట్టబోతున్నారని స్పష్టం చేశారు. జిల్లాలో పార్టీ విజయానికి అందరూ కలిసి పనిచేశారని కొనియాడారు.



మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

ఓటింగ్ శాతం పెరగడం సంతోషం

జిల్లాలో ఓటింగ్ భారీగా నమోదు కావడం సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలను కొనసాగించాలనే ఉద్దేశంతో తమ పార్టీని ప్రజలు గెలిపిస్తున్నారని తెలిపారు. జిల్లాలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, రూప్‌కుమార్‌యాదవ్ రౌడీయిజాన్ని సహించబోమని స్పష్టం చేశారు. మాజీ మంత్రి నారాయణ ఆటలు ఇక సాగవని హెచ్చరించారు. అనంతరం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడారు. విజయసాయిరెడ్డి వచ్చాక జిల్లాలో పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని చెప్పారు.



ఓటేసేందుకు వస్తున్న వృద్ధులు





నార్తురాజుపాళెంలో పోలింగ్ తీరును పరిశీలిస్తున్న ప్రసన్న



భక్తవత్సలనగర్‌లోని కేఎన్నార్ స్కూల్లో..



కొండాయపాళెంలోని పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు



సంతపేటలో ఏర్పాటు చేసిన పింక్ పోలింగ్ కేంద్రం



నెల్లూరు రూరల్లో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న జనం

ఉదయం నుంచే పోటెత్తి..

ఓట్లు వేసేందుకు జనం పోటెత్తారు. ఉదయం ఆరు గంటల నుంచే క్యూలు కట్టారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం పోలింగ్ జరిగింది. మాక్ పోలింగ్ అనంతరం ఏడు గంటల నుంచి ఓటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. వృద్ధులు, మహిళలు తొలి గంటలోనే ఓట్లు వేసేందుకు పెద్ద ఎత్తున విచ్చేశారు. వృద్ధులు, దివ్యాంగులు కేంద్రాల్లోకి వెళ్లేందుకు పోలీస్ సిబ్బంది చేయూతనిచ్చారు. కొందరు కేవలం ఓటర్ స్లిప్స్ తీసుకురాగా ఓటర్ లేదా ఏదైనా గుర్తింపుకార్డు తీసుకురావాలని సిబ్బంది చెప్పడంతో వెనక్కి వెళ్లారు. – సాక్షి నెట్‌వర్క్



బీవీ నగర్‌లోని పోలింగ్ కేంద్రంలో క్యూలో ఉన్న ఓటర్లు



కోవూరులో వృద్ధురాలికి సాయం చేస్తూ..



మూలాపేట వేద సంస్కృత పాఠశాలలో ఓటు వేసేందుకు వచ్చిన మహిళలు



ఆమంచర్ల లెప్రసీ కాలనీలో ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు



కొండాయపాళెంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది



కొండాయపాళెంలో 191వ పోలింగ్ కేంద్రంలో ఓటు వేసి వస్తున్న వృద్ధురాలు



వెబ్ కాస్టింగ్ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరా



ఆత్మకూరులో ఓటు వేసిన యువతి



కనుపర్తిపాడులో ఓటు వేసిన అడిషనల్ అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి





జొన్నవాడలో చంటి బిడ్డలతో వచ్చి ఓటు వేసిన మహిళలు



నెల్లూరు రూరల్లో వృద్ధురాలిని ఓటు వేసేందుకు తీసుకెళ్తున్న దృశ్యం



పోలింగ్ ముగిశాక ఈవీఎంలను కనుపర్తిపాడులోని స్ట్రాంగ్ రూం వద్దకు తీసుకొచ్చిన సిబ్బంది



ఈవీఎంలు, ఇతర ఎన్నికల సామగ్రిని తీసుకొచ్చిన ఎన్నికల సిబ్బంది



ఓటు వేశాక వృద్ధురాలిని వీల్‌చైర్‌లో తీసుకొస్తూ..

క్లుప్తంగా

ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ..

నెల్లూరు(క్రైమ్): నెల్లూరులోని జిల్లా పోలీస్ ఆఫీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ సోమవారం పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు వివరాలు ఆరా తీశారు. నిత్యం పోలీసు అధికారులను అప్రమత్తం చేస్తూ సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేకంగా డీఎస్పీ స్థాయి అధికారులను, సిబ్బందిని నియమించామన్నారు. ఏ చిన్న సమస్య తలెత్తినా దానిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో అదనపు ఎస్పీలు, డీఎస్పీ స్థాయి అధికారులు తరచూ సందర్శించాలని ఆదేశాలిచ్చామన్నారు. పోలీస్ సిబ్బంది వృద్ధులు, బాలింతలు, మహిళలకు ఏ ఇబ్బందులు తలెత్తకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తోడ్పడ్డారన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఓటు హక్కు వినియోగించుకునే వారు తప్ప ఇంకెవరూ ఉండకుండా చూడాలని ప్రత్యేకంగా ఆదేశాలు ఇచ్చామన్నారు.

• జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ తెలిపారు. సోమవారం ఆయన నెల్లూరులోని డీకేడబ్ల్యూ, వీఆర్ లా, పీజీ కాలేజీ, స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్ఎస్సార్ మున్సిపల్ హైస్కూల్, ముత్తుకూరు సర్కిల్ వద్ద హైస్కూల్, కొండాయపాళెం హైస్కూల్ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడారు. పోలింగ్ ముగిసే వరకు ఎన్నికల సరళిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. వివాదాలు జరగకుండా చూడాలని, క్యూలైన్లలోనే ఓటర్లను పంపాలన్నారు. భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, పోలీస్ సిబ్బంది కష్టపడి పని చేశారని వెల్లడించారు.



క్యూలైన్లను పరిశీలిస్తున్న ఎస్పీ ఆరిఫ్ హఫీజ్

తెలుగు తమ్ముళ్ల దౌర్జన్యకాండ

- వైఎస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ మూక దాడి
- కారు అద్దాలు ధ్వంసం
- ఒకరికి తీవ్రగాయం

అల్లూరు: మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్న సమయంలో తెలుగు తమ్ముళ్లు రెచ్చిపోయారు. మండలంలోని బీరంగుంటలో బీభత్సం సృష్టించారు. బాధితుడు బీరంగుంట ఉప సర్పంచ్ గుమ్మడి సాయిచరణ్ కథనం మేరకు.. సోమవారం ఉదయం ఆ ఊరిలోని పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ నాయకులు ఓటర్లను ప్రలోభానికి గురి చేస్తుండగా సాయిచరణ్ వారించాడు. దీంతో అతడిని తెలుగు తమ్ముళ్లు టార్గెట్ చేశారు. ఒంటరిగా వెళ్తుండగా దాడి చేయడంతో సాయిచరణ్ అల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మధ్యాహ్నం సమయంలో అతను తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు తోడుగా రావాలని అల్లూరు నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులను పిలిచాడు. వారు వచ్చాక పోలింగ్ స్టేషన్ వద్దకు వెళ్తున్న తరుణంలో తిరిగి టీడీపీ మూకలు వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడికి పాల్పడ్డారు. కారు అద్దాలను ధ్వంసం చేసి హరీష్ అనే యువకుడిపై రాడ్‌తో దాడి చేశారు. అతను తీవ్రంగా గాయపడగా నేతలు వెంటనే అల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఓటమి భయంతోనే..

ఓటమి భయంతో టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాడని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి అన్నారు. హరీష్‌ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీ గెలిచే పరిస్థితి లేకపోవడంతో కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ నాయకులు కావలి ముసునూరులో, అల్లూరు రామకృష్ణా కాలేజీ వద్ద, బీరంగుంట గ్రామంలో దాడులకు పాల్పడి ఓటర్లను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. ప్లాన్ ప్రకారం కావలి ముసునూరులో మహేష్, కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డిపై, బీరంగుంట గ్రామంలో గుమ్మడి సాయిచరణ్, హరీష్ దాడులు చేశారన్నారు. కావ్య కృష్ణారెడ్డి ఎలాంటి దుర్మార్గుడో ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. అతనికి ప్రజలు గుణపాఠం చెప్పబోతున్నారన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నెమాల సుకుమార్‌రెడ్డి, నాయకులున్నారు.



కారు అద్దాలు పగిలిపోయిన దృశ్యం



హరీష్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ ఏజెంట్‌పై దాడి

సీతారామపురం: మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామంలోని పోలింగ్ బూత్ వద్ద సోమవారం వైఎస్సార్‌సీపీ ఏజెంట్ పాఠెం సుధీర్ కుమార్‌పై అదే గ్రామానికి బ్రహ్మయ్య, సుధీర్ దాడి చేసి గాయపరిచారు. పోలింగ్ సమయంలో టీడీపీకి ఓటేయాలని ఆ పార్టీ కార్యకర్తలు మహిళలకు చెబుతున్న తరుణంలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు ప్రశ్నించారు. దీంతో కోపోద్రిక్తుడైన తెలుగు తమ్ముళ్లు దాడికి పాల్పడ్డారు. దీంతో సుధీర్ కుమార్ గాయపడగా ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన సుధీర్ కుమార్

విజయసాయిరెడ్డిపై దాడికి యత్నం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ నాయకులు సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారు. రేబాల గ్రామ పంచాయతీ పరిధిలోని అమ్మవారితోపు పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి పరిశీలించారు. ఆయన బయటకు వచ్చే సమయంలో క్యూలైన్‌లో ఉన్న కొందరు మహిళలు దాహం వేస్తోందని, తాగునీరు కావాలని కోరగా విజయసాయిరెడ్డి తన కారులో ఉన్న వాటర్ బాటిళ్లను వారికి అందజేశారు. ఇదే సమయంలో అక్కడున్న టీడీపీ నాయకుడు శివరామకృష్ణారెడ్డి వాటర్ బాటిళ్లు ఎందుకు ఇస్తున్నావు?, వారితో ఎందుకు మాట్లాడుతున్నావని విజయసాయిరెడ్డితో దురుసుగా ప్రవర్తించాడు. తాను వారితో మాట్లాడలేదని, తాగునీరు అడిగితే అందించానని చెబుతున్నా వినకుండా మీదకు వెళ్లి నెట్టేసి దాడికి యత్నించాడు. విజయసాయిరెడ్డి ఆ సమయంలో ఎంతో సంయమనంతో వ్యవహరించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలను చెదరగొట్టి పంపించి వేయడంతో గొడవ సద్దుమణిగింది. ఓటమి భయంతోనే టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీపై దాడులకు తెగబడుతున్నారని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.

బుర్రాను అడ్డుకుని..

ఉలవపాడు: వైఎస్సార్‌సీపీ కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌పై టెంకాయచెట్లపాళెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు దౌర్జన్యానికి పాల్పడ్డారు. బుర్రా సోమవారం కరేడు పంచాయతీ టెంకాయచెట్లపాళెం గ్రామంలోని బూత్ వద్దకు వెళ్లారు. ఈ సమయంలో టీడీపీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు బంధువులు సుధాకర్, నాయుడు తమ పార్టీ నాయకులతో మాట్లాడుతున్నారు. బుర్రా లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఆయన్ను నెట్టేశారు. పడబోతున్న సమయంలో గన్‌మెన్లు పట్టుకున్నారు. దీంతో అక్కడే ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు వారిని అడ్డుకున్నారు. అనంతరం పోలీసుల సాయంతో బుర్రా బూత్‌ను పరిశీలించి బయటకు వచ్చారు. తదనంతరం పెదపట్టపుపాళెం, చాకిచర్ల, ఉలవపాడులోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కాగా ఉలవపాడు పంచాయతీ పరిధిలోని రాజుపాళెంలో మానసిక వికలాంగుడిని ఓటుకు తీసుకెళ్తున్న సమయంలో టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ నాయకులతో గొడవకు దిగారు.



బుర్రాను అడ్డుకున్న టీడీపీ నాయకులు